# పండుగ వాతావరణంలో ఎన్ టి ఆర్ భరోసా కింద ఫించన్ల పంపిణీ...

### జిల్లాలో 2,71,696 మందికి రూ.181 కోట్లు పెన్షన్ ల పంపిణీ

### హెచ్చించిన పెన్షన్ లను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేరుస్తాం : జిల్లా కలెక్టర్



**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లను జిల్లాలో పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ ల మొత్తాన్ని వర్గాల వారీగా పెంచి జూలై 1 న లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయలసినదిగా నిర్ణయించిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సామాజిక భద్రత పెన్షన్ ల పెంపు హామీ అమలులో మొదటి కేటగిరి లోని వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ తదితర వర్గాల వారికి పెన్షన్ లను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఇందులో 11 కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే మరియు జూన్ మాసాలకు సంబంధించి పెరిగిన ఫించను సొమ్ము నెలకు రూ.1,000/- ల చొప్పున మూడు మాసాల అరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000/-లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెండవ కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు నాలుగవ కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీరకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి 10 వేలకు పెంచిన ఫించను సొమ్ము పంపిణీ ఉంటుందన్నారు.

జిల్లాలో మొత్తం 2,71,696 మందికి రూ.181 కోట్లు పెన్షన్ ల కింద జూలై 1న పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో .
.

వృద్ధాప్య పెన్షన్ కింద 1,45,035 మందికి రూ.101.52 కోట్లు
నేతన్న పెన్షన్ కింద 2,572 మందికి రూ.1.80 కోట్లు
వితంతు పెన్షన్ కింద 59,993 మందికి రూ.42 కోట్లు
వికలాంగుల పెన్షన్ కింద 35,803 మందికి రూ.21.48 కోట్లు
అభయహస్తం కింద 11,311 మందికి రూ.56.56 లక్షలు
కల్లు గీత కార్మికులు 561 మందికి రూ.39 లక్షలు
హిజ్రాలు 32 మందికి రూ.2.24 లక్షలు
ఒంటరి మహిళల పెన్షన్ కింద 5,761 మందికి రూ.4.03 కోట్లు
మత్స్యకారులు 249 మందికి రూ.17.43 లక్షలు
డప్పు కళాకారులు 6,290 మందికి రూ.4.40 కోట్లు
చర్మకారులు 796 మందికి రూ.55.72 లక్షలు
కళాకారుల పెన్షన్ కింద 70 మందికి రూ.4.90 లక్షలు
సైనిక్ వెల్ఫేర్ పెన్షన్ కింద 61 మందికి రూ.3.05 లక్షలు
డి ఎం హెచ్ ఓ కింద 2,740 మందికి రూ.3.57 కోట్లు
సి కె డి యు ప్రైవేట్ కింద 254 మందికి రూ.25.40 లక్షలు
సి కె డి యు ప్రభుత్వం కింద 168 మందికి రూ.16.80 లక్షలు
అందించడం జరుగుతుందన్నారు.

జూలై 1 న ఉదయం 6.00 గంటల నుండి గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులతో ఫించనుదార్ల ఇంటి వద్దే ఫించను సొమ్మును పంపిణీ చేస్తామని, అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగులను వినియోగించడం జరుగుతుందని, ఒక్కొక్క ఉద్యోగి ద్వారా 50 గృహాల చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి, మీ సేవలు చిరస్మరణీయం...






- జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్.
- ఈ నెల పదవీ విరమణ పొందిన 4 పోలీసు అధికారులు మరియు 2 హెూంగార్డ్స్ లను ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ మరియు అధికారులు.
- సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.
- ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.
- కేవలం కుటుంబ సభ్యుల సహకారంతో మీరు ఇన్ని సంవత్సరాలు దిగ్విజయంగా విధులు నిర్వహించారు.
- పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.
- ఎటువంటి అవసరమైన సంప్రదించండి... ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తాం...

**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 42 సం?? పాటు అంకిత భావంతో అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు డిపార్టుమెంటు నందు పనిచేయడం సవాలు తో కూడుకొన్నదని, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత తో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని, మీ కుటుంబ సభ్యులతో మీ యొక్క ఈ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబం లో సభ్యులేనని, ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు.

స్థానిక పోలీసు పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాలులో జూన్ నెలలో పదవీ విరమణ పొందిన 4 పోలీసు అధికారులు మరియు 2 హెూంగార్డ్స్ లను ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను మరియు విలువైన బహుమానాలను అందచేశారు.

అనంతరం పదవీ విరమణ పొందిన హెూం గార్డ్ శ్రీ పట్టాభి కి మరియు శ్రీమతి పరిమళ కి జిల్లా ఎస్పీ హెూం గార్డ్స్ బెనిఫిట్ ఫండ్ నుండి ఒక్కొక్కరికి 4 లక్షల రూపాయల చెక్కును అందజేసారు.

మమ్మల్ని ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు తో పాటు 1వ పట్టణ ఇన్స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి, ఆర్.ఐ, ఎం టి ఓ భాస్కర్, ఆర్.ఐ. హెూంగార్డ్స్ సుధాకర్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రిటైర్ అయిన వారి వివరములు :**

1. ఎం.మని, ఏఎస్ఐ 1021, చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్, చిత్తూరు జిల్లా.
2. కె.జయదేవ రెడ్డి, ఏఎస్ఐ 2040, కార్వేటినగరం పోలీస్ స్టేషన్, చిత్తూరు జిల్లా.
3. జి. మునియప్ప, ఏఎస్ఐ 2100, రామకుప్పం పోలీస్ స్టేషన్, చిత్తూరు జిల్లా.
4. లోకయ్య, పిసి 1361, తవణంపల్లె పోలీస్ స్టేషన్, చిత్తూరు జిల్లా.
5. మురగయ్య, హెచ్ జి 41, హెూం గార్డ్ యూనిట్, చిత్తూరు జిల్లా.
6. పరిమళ, హెచ్ జి 215, హెూం గార్డ్ యూనిట్, చిత్తూరు జిల్లా.

# కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష ఐఏఎస్ గారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు

- తెలిపిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు



**కర్నూలు జూన్ 30 పెన్ పవర్ న్యూస్:**గౌరవనీయులు కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష ఐఏఎస్ గారికి హృదయపూర్వకంగా శు భాకాంక్షలు తెలిపిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్, రాష్ట్ర విభిన్న ప్రతిభవంతుల నాయకులు %ఎ% ఎల్లప్ప, జిల్లా బీసీ సెల్ నాయకులు %జ% చెన్నకేశవులు,జిల్లా విభిన్న ప్రతిభా వంతుల నాయకులు మరియు %జ% వెంకటేశ్వర్లు తదితర నాయకులు తెలియజేయడం జరిగినది

# పదేళ్ల కలను నెరవేర్చిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్





### ప్రజల శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న ఎమ్మెల్యే

### పదేళ్ళ నిరీక్షణ తర్వాత ఎమ్మెల్యే చొరవతో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభం

### స్వయంగా బస్సు నడిపిన పూతలపట్టు ఎమ్మెల్యే

**తవణంపల్లి, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** ఆయన అందరిలాగా ప్రజాప్రతినిధి కాదు. నిత్యం ప్రజల మధ్య ఉండే వ్యక్తి ఆయన. ప్రజల సమస్యలపై నిత్యం దృష్టి సారిస్తుంటారు.

తన సొంత నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులు లేదన్న విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మోహన్ తెలుసుకున్నారు. ఆదివారం పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, ఏ.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రారంభించారు. సుమారు పదేళ్ళ తర్వాత... కాణిపాకం-బంగారుపాళ్యం వయా అరగొండ, ఏ.గొల్లపల్లె మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించి గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యను ఎమ్మెల్యే మురళిమోహన్ పరిష్కరించారు. ఆ తర్వాత డ్రైవర్? అవతారమెత్తిన పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ ప్రయాణికులతో నిండిన ఆర్టీసీ నడుపుతూ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు. అనంతరం స్వయంగా బస్సు టిక్కెట్ కొని ప్రయాణికులతో కలిసి ప్రయాణం చేశారు.



-4లో

# జూలై 1 వ తేదీ నుండి జూలై 3 వ తేదీ వరకు తోతాపురి మామిడి గిట్టుబాటు ధర కిలో కి రూ.24 /- కు తగ్గకుండా...



- రైతులు,పండ్ల గుజ్జు పరిశ్రమ యజయానుల సంయుక్త సమావేశం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడి...
- నేరుగా రైతులు ప్రాసెసింగ్ యూనిట్ ల వద్ద కు దిగుబడి ని తీసుకొని వెళ్ళాలి...
- రైతులు అందరూ పంట ఒకేసారి కోయ కుండా విడత ల వారీ గా కోయాలి
- జిల్లా కలెక్టర్

**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్..** జూలై 1 వ తేదీ నుండి జూలై 3 వ తేదీ వరకు తోతాపురి మామిడి గిట్టుబాటు ధర కిలో కి రూ.24 /-కు తగ్గకుండా ఉంటుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు...

ఆదివారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో తోతాపురి మామిడి ధరల నియంత్రణపై రైతులతో పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులతో సంయుక్త సమావేశం నిర్వహించారు..



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ..... జిల్లా లో తోతాపురి మామిడికి గతం లో రూ. 30 /-గిట్టుబాటు ధర నిర్ణయించడం జరిగిందని,ఈ విషయంలో ఎదురు అయిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం లో భాగంగా రైతులు మరియు పండ్ల గుజ్జు పరిశ్రమ యజమానులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం అందర్నీ ఒప్పించి జూలై 1 వ తేదీ నుండి జూలై 3 వ తేదీ వరకు మామిడి గిట్టుబాటు ధర కిలో కి రూ.24 /- కు తగ్గకుండా... ఉండేలా నిర్ణయించడం జరిగిందని దీన్ని అందరూ పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు అమలు చేయడం జరుగుతుందన్నారు..జూలై 3 వ తేదీ వరకు అనగా బుధవారం వరకు ఈ ధర అమలు లో ఉంటుందని,బుధవారం సాయంత్రం మరొకసారి రైతులు పండ్ల గుజ్జు పరిశ్రమ యజమాను లతో సంయుక్త సమావేశం నిర్వహించడం జరుగు తుందన్నారు.రైతులు వారి పంటను నేరుగా పండ్ల గుజ్జు పరిశ్రమల వద్దకు తీసుకొని వెళ్లాలన్నారు.పంట అంతా ఒకేసారి కోయకుండా విడతల వారీగా పంటను కోయాలని రైతులకు కలెక్టర్ సూచించారు.. ఈ విషయం లో రైతులు, పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు..

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు రాఘవా చాట్లీ, మంజునాథ్, బాబి, జైన్ షమీర్, సోము, రైతు నాయకులు నాగేశ్వరరావు, వేణు, శ్రీనివాసరెడ్డి, లవ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి రాజేంద్రనాయుడు, ఉమా చంద్రారెడ్డి, జయ చంద్రా చౌదరి, తదితరులు పాల్గొన్నారు

## అంగనవాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మురళిమోహన్ కు సిఐటియు వినతి.



**బంగారుపాళ్యం, జూన్ 30. పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం లో గల అంగన్వాడీల సమస్య పరిష్కారం కోసం శాసనసభలో కృషి చేయాలని ఆదివారం పూతలపట్టు శాసన సభ్యులు కలికిరి మురళీమోహన్ కి సిఐటియు ఆధ్వర్యంలో బంగారుపాళ్యం ప్రాజెక్టు, ఐరాల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆదివారం చిత్తూరు నందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా కార్యదర్శి షకీలా, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, మమతలు మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీలను సభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దుచేసి ఒకే యాప్ ను పెట్టాలని, గ్రాటివిటీ అమలు చేయాలని, తదితర సమస్యలతో పాటు యాదమరి మండలంను గతంలో లాగా చిత్తూరు ప్రాజెక్ట్ లోనే ఉండేలా చూడాలని తెలిపారు. బంగారుపాళ్యం రావడానికి అధిక ఆర్థిక ప్రయాసతో కూడుకున్న పరిస్థితని తెలిపారు. వేతనాలు ఇచ్చేది అంతంత మాత్రమే కాబట్టి మా అంగన్వాడీల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చిత్తూరు ప్రాజెక్ట్ లో కలపాలని కోరారు. ప్రాజెక్టుల్లో అధికారులు వర్కర్లపై పెడుతున్న వేధింపులపై దృష్టి పెట్టాలని కోరారు. సమస్యలు విన్న శాసనసభ్యులు మురళీమోహన్ మీ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం చేస్తానని, శాసనసభలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం గల మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలి

- తరలిపోయిన సర్వీసులు తిరిగి తెచ్చుకుందాం
- ఆర్టీసీ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు జూన్ 30,(పెన్ పవర్):**ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం తీసుకు రావాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామితో పాటు అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన డిపో పరిధిలో నడుస్తున్న సర్వీస్ వివరాలను పూర్తిగాఅడిగి తెలుసుకున్నారు.

ఏఏ సర్వీసులు రద్దు చేశారు,ఎన్ని సర్వీసులు అవసరముందని ఆరా తీశారు. ఎక్స్ప్రెస్ సర్వీసులను పెంచాలని

ఇక్కడి నుంచి తరలించిన సర్వీసులను తిరిగి తెప్పించుకొనేలా వెంటనే అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లాకే తలమానికంగా నిలిచిన పలమనేరు

డిపో నిర్వీర్యం కావడం పై ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.మంచి ఆదాయం ఉన్న ఇక్కడి డిపో నుంచి అధికంగా సర్వీసులు ఇతర నియోజకవర్గలకు తరలించడానికి గల కారణాలను తెలుసుకున్నారు.

కుప్పం నుంచి పలమనేరుకు వచ్చిన సర్వీసులు అక్కడికే రిటర్న్ అయ్యాయని

అయితే పుంగనూరుకు తరలించిన ఇక్కడి సర్వీసులు తిరిగి రాలేదని అధికారులు ఆయనకు వివరించారు.మరోవైపు

ఆటోల కారణంగా ఆదాయానికి గండి పడ్డం కూడా పలు సర్వీసులు నిలిపివేయడానికి కారణం అని పేర్కొన్నారు.ఏదేమైనా పలమనేరు ఆర్టీసీ డిపోకుపూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అయితే అధికారుల పరంగా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు ఎమ్మెల్యే





**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి రేపు కన్నులు పండుగగా "ఎన్టీఆర్ భరోసా" పథకం కింద ఫించను దారులకు ఇవ్వబోయే పెరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ ఏర్పాట్లను గురించి చర్చించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.

# టిడిపి సీనియర్ నాయకుడు భాస్కర్ నాయుడు మనవడు నామకరణం వేడుకకు హాజరైన ఎమ్మెల్యే మురళిమోహన్





**పూతలపట్టు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి.భాస్కర్ నాయుడు మనవడు నామకరణ వేడుకకు పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ హాజరయ్యారు. ఆదివారం పూతలపట్టు మండలం, చవటపల్లె గ్రామంకు చెందిన జి.భాస్కర్ నాయుడు, దేవకీ దంపతుల కుమార్తే కుమారుడి హేత్విక్ నామకరణ వేడుకకు హాజరైన ఆయన హేత్విక్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, మరియు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రేపు పెన్షన్ల పండగ సువర్ణ అక్షరాలతో లెక్కించబడుతుంది.

**తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు.**



**పెన్‌పవర్ - శ్రీ కాళహస్తి. జూన్ 30.** అవ్వ,తాతలు ఆరోగ్యంగా సంతోషముగా ఉండడానికీ మరియు వితంతు ఒంటరి మహిళలకు ఆసరాగా చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయల పెన్షన్ 4000 రూపాయలు గాను, దివ్యాంగులకు 3000 రూపాయల నుండి 6000 రూపాయలు గాను,తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి 5000 రూపాయల నుండి పదివేల రూపాయలుగా, ట్రాన్స్ జెండర్లు,గీత కార్మికులు, మత్స్య కార వర్గాలకు 4000 రూపాయలు గాను ఎన్టీఆర్ భరోసా పేరుతో రేపు ఉదయం 6 గంటలకే పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషకరమని అది ఒక చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఈ యొక్క కార్యక్రమాన్ని సువర్ణ అక్షరాలతో లిక్కించబడుతుందని తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు పత్రికా ముఖంగా తెలిపారు. జగన్ రెడ్డి చేతకాని పాలన లాగా ఇచ్చిన మాట తప్పి,విడతల వారీగా పెంచటం కాకుండా,ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వటమే కాక,ఇచ్చిన హామీ ప్రకారం గత మూడు నెలల నుంచి పెంచిన పెన్షన్ తో కలిపి రూ.7 వేలు పంపిణీ.దేశ చరిత్రలోనే సంచలనం. స్వయంగా ఒక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రేపు ఉదయం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో పెన్షన్లను స్వయంగా లబ్ధిదారులకు అందజేయనున్నారని, అలాగే తొట్టంబేడు మండలంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ చేతులు మీదుగా సింగామాల, గుండేలు గుంట తదితర పంచాయతిలలో అవ్వ తాతలకు ఫించన్ అందించడం జరుగుతుందని గాలి మురళి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

# జూలై 1 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ...

**జిల్లా అధికారుల హాజరు తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్.**

**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** జూలై 1 వ తేదీ న సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం. వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.



# పదేళ్ల కలను నెరవేర్చిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్

- 3 పేజి తరువాయి

ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన తర్వాత వారి ఆనందానికి అవధుల్లేవు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన సమావేశంలో ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రసంగిస్తూ.. నేను అందరిలా ప్రజాప్రతినిధి కాదని, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తినని చెప్పారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికే ప్రజలు తీసుకుని రావచ్చుని, తనే నేరుగా పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారు. తనకు ఎమ్మెల్యే హోదా ప్రజలు ఇచ్చారని, వారి శ్రేయస్సు పరమావధిగా పని చేస్తానంటూ చెప్పారు. దాదాపు పదేళ్ళుగా ఏ.గొల్లపల్లె సమీప ప్రాంతాల ప్రజలు బస్సు సర్వీసు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి రాగానే వేంటనే ఆర్టీసీ అధికారులకు చెప్పి బస్సు సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే మహిళలు, విద్యార్థులు, ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మురళిమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఫించన్లు పెంపుదలతో పేదల బ్రతుకుల్లో వెలుగులు : కోట చంద్రశేఖర్



**పెన్ పవర్ - శ్రీకాళహస్తి. జూన్ 30.** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులకు సామాజిక ఫించన్లు పెంపుదలతో వారి బ్రతుకుల్లో వెలుగులు నింపారని నాయి బ్రాహ్మణ సాధికార సమితి టీడీపీ తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రారంభించనున్న ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం వలన రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయిన ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఫించన్లు పెంచినట్లు తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో కనీవినీ ఎరుగని విధంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా నేడు ఫించన్లు పంపిణీ చేస్తుండటం హర్షించదగ్గ విషయమని కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి కాశీ విశ్వనాధుని ప్రసాదాలు అందించిన

కన్నావరం హరిబాబు.....



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూన్ 30.** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో తెలుగుదేశం నేత గాండ్ల,తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడి ని మర్యాదపూర్వకముగా కలిసి రాష్ట్ర గాండ్ల,తెలికుల సాధికార సమితి ద్వారా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాధుని ప్రసాదాలు గంగా జలాన్ని అందించారు.బిసిలపై ఉన్న నమ్మకం బిసిలకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి బిసిలందరూ తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలిపారు...

# సమస్యలు పరిష్కారం కావడానికి పోరాటాలే మార్గం






● సిఐటియు శిక్షణ తరగతుల్లో వాడ గంగరాజు

**చిత్తూరు జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న కార్మిక సమస్యలపై సమరశీల పోరాటం చేస్తున్న సిఐటియు ని బలోపేతం చేయడానికి రెండోరోజు జరిగిన క్లాసులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు విశిష్టతను వివరిస్తూ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐక్య పోరాటాల రథసారథిగా సిఐటి నిరంతరం పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తీసుకురావడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత మెజార్టీ రాకపోయినప్పటికీ ప్రాంతీయ పార్టీల సహకారంతో అధికకారం లోకి కొచ్చి కార్మిక వ్యతిరేక విధానాల అవలంభించే ప్రయత్నం చేస్తున్నదని వాటిని కార్మిక వర్గం త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికు మధ్య మత ఘర్షణలను రెచ్చగొడుతూ ఐక్యం కాకుండా అనైక్యతకు దారితీస్తున్నదని అలాంటి పార్టీకి మొన్న జరిగిన బుద్ధి చెప్పిన ఎలాంటి మార్పు రాలేదని వీటిపై పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లాలో ఉన్న అంగన్వాడి, సంఘమిత్ర, ఆటో, బిల్డింగ్, ఆశ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు లాంటి కార్మిక సంఘాన్ని బలోపేతం చేసినప్పుడే కార్మిక సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. సమాజంలో దోపిడీ చేసే వర్గాలను ఒంటరి పాటు చేసి దోపిడీకి గురైవర్గాలన్నీ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం కూడా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేంద్రన్ మాట్లాడుతూ జిల్లాలో చేయవలసిన ఉద్యమ కర్తవ్యాలను వివరించారు.

ఈ క్లాసులకి సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్త అధ్యక్షత వహించారు. జిల్లా నాయకులు షకీలా, మమత, పెరుమాళ్, లీలావతి, విజయ, ధనకోటి, ఎర్రమ్మ, జ్యోతిరావు తదితరులు పాల్గొన్నారు

## అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం




**శ్రీశైలం, పెన్ పవర్, జూన్ 30:** శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అన్నదాన వితరణ పథకానికి ఆదివారం హైద్రాబాద్ కు చెందిన బి.శ్రీకాంత్ రెడ్డి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ పర్యవేక్షకులు టి.హిమబిందు కు అందజేయగా, ఈ సందర్భంగా దాతకు ఆలయ అధికారులు శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## అన్నప్రసాద వితరణ పథకానికి భారీ విరాళం



**శ్రీశైలం, పెన్ పవర్, జూన్ 30:** శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అన్నదాన వితరణ పథకానికి ఆదివారం హైద్రాబాద్ కు చెందిన కాశీభట్ల సత్య ప్రసాద్ 10,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహనాదికారి స్వాములు కు అందజేయగా ఈ సందర్భంగా దాతకు ఆలయ అధికారులు శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.కానికి ఆదివారం హైద్రాబాద్ కు చెందిన బి.శ్రీకాంత్ రెడ్డి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ పర్యవేక్షకులు టి.హిమబిందు కు అందజేయగా, ఈ సందర్భంగా దాతకు ఆలయ అధికారులు శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## సొంతభూమిని దున్నుతుంటే అడ్డుపడి దౌర్జన్యం చేస్తున్నారు



**పలమనేరు జూన్ 30,(పెన్ పవర్):** సొంతభూమిని దున్నుతుంటే అడ్డుపడి దౌర్జన్యం చేస్తున్నారని భాదితుడు నటరాజ్ ఆదివారం గంగవరం పోలీసులకు పిర్యాదు చేసారు. ఈసందర్భంగా పలమనేరు పట్టణానికి చెందిన భాదితుడు నటరాజ్ మాట్లాడుతూ..గంగవరం మండలంలోని దండపల్లె రెవెన్యూ గ్రామం పరిధిలోని తమ్మిరెడ్డిపల్లె గ్రామం సమీపంలో సర్వే నెంబర్ 72 నందు 90సెంట్ల భూమిని గోవర్ధన్ నాయుడు (గోపి) అనే వ్యక్తి నుండీ 2021వ సంవత్సరంలో కొనుగోలు చేశామని, అందులో ఆదివారం భూమిని చదును చేసి ట్రాక్టర్ తో ప్రయత్నం చేస్తుండగా భూమిని విక్రయియించిన పాత వ్యక్తులు వెంకటరమణ,హరిప్రసాద్, హరిశ్చంద్ర అను వ్యక్తులు మాపై దౌర్జన్యం చేస్తు పొలంను దున్ను కొనేనియ్యకుడా ఉన్నారని ఆయన అన్నారు.ఇదే విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## వీధుల్లో తిరిగి.. ప్రజా సమస్యల ఆలకించి..





● నగరంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్నింగ్ వాక్
● సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపు

**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నగర వీధుల్లో పర్యటించి.. ప్రజలతో మమేకమై.. వారి సమస్యలను ఆలకించారు. ప్రజా సమస్యలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే, కమిషనర్ డా. జె అరుణ, నగరపాలక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 31, 32 వార్డుల పరిధిలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఆర్టీసీ డిపో రోడ్డు, బి క్రాస్, టెలిఫోన్ కాలనీలో మురుగునీటి కాలువలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి కాలువల్లో పూడిక పూర్తిస్థాయి తొలగించాలని, ప్రజలు ఫిర్యాదు చేసిన ప్రాంతాల్లో కాలువల వెడల్పు, మరమ్మతులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ- క్రాస్ లో 32వ వార్డు సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎఫ్ క్రాస్, వినాయకుని గుడి వీధి, రాంనగర్, రాంనగర్ ఎక్స్టెన్షన్ ప్రాంతాల్లో పర్యటించారు. మురుగునీటి కాలువల్లో లెవలింగ్ అడ్జస్ట్ చేయడం ద్వారా మురుగు నీరు నిలవకుండా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాడైన కల్వర్టులను మరమ్మతు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, డీడీ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



## పత్తిపాటి శతకరత్నావళి-3 పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మురళీమోహన్




● సమాజాన్ని ప్రభావితం చేయగలిగే శక్తి రచనకు మాత్రమే ఉంది
● భావితరాలకు మార్గనిర్దేశం చేసే వ్యక్తి రచయిత

**చిత్తూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** నిజాన్ని భావితరాలకు అందించడంతో పాటు భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసే వారే రచయిత అని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం విజయం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినవ వేమన పత్తిపాటి రమేష్ నాయుడు రచించిన పుస్తకావిష్కరణ సభకు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. అనంతరం రమేష్ నాయుడు రచించిన పత్తిపాటి శతకరత్నావళి-3 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. అభినవ వేమన రమేష్ నాయుడు గొప్ప రచయితా అని కొనియాడారు. సమాజంలో మార్పు తీసుకురావాలన్నా, యువతలో చైతన్యం తీసుకురావాలన్న రచయితలు వారి పుస్తకాలే కారణం అని అన్నారు. నిజాన్ని భావితరాలకు అందించాలంటే రచయితల కీలక పాత్ర పోషిస్తారన్నారు. అంతే కాకుండా సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించే గీశాలి రచయిత అని చెప్పారు. రచయితలు ధైర్యశాలిగా, నిష్పక్షపాతంగా, సమాజాన్ని సరైన కోణంలో అధ్యయనం చేయగలిగే మేధస్సు రచయిత కలిగి ఉండాలన్నారు. చాలా మంది రచయితలు సమాజంలో మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నారని, ఒక తరాన్ని ప్రభావితం చేయగలిగే శక్తి ఒక్క రచనకు మాత్రమే ఉంటుందని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, విజయ విద్యా సంస్థల అధినేత తేజామూర్తి, రచయిత పత్తిపాటి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## తవణంపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్.ఐ. గా బాధ్యతలు స్వీకరించిన ఎం.అనిల్ కుమార్.




**తవణంపల్లి, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, తవణంపల్లి మండలానికి జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాలు మేరకు తవణంపల్లి పోలీస్ స్టేషన్ నందు ఆదివారం ఉదయం 10.10 గంటలకు ఎం . అనిల్ కుమార్, ఎస్సై గా పదవి బాధ్యతలు స్వీకరించినారు. మండలములో శాంతి భద్రతలను కాపాడుతూ, పోలీస్ స్టేషన్ కి వచ్చే భాదితులకు త్వరగా న్యాయం జరిగేలా ఎలాంటి అసా%శీ%ఘిక కార్యక్రమాలు జరుగకుండా విధులు నిర్వహిస్తానని, దళారులను నమ్మవద్దని చెప్పారు.

ఎం. అనిల్ కుమార్, ఎస్సై ఇంతకు ముందు చిత్తూరు జిల్లా లో చిత్తూరు వన్ టౌన్,

ఎన్. ఆర్. పేట, పెనుమూరు పోలీస్ స్టేషన్ లలో ఎస్. బి. చిత్తూరు నందు విధులు నిర్వహించినారు. చిత్తూరు జిల్లా గురించి అవగాహన కలిగి ఉండడంతో శాంతి భద్రతల దృశ్య నిఘా పెంచుతామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## కార్వేటినగరంలో జరిగిన ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయోత్సవ సభలో పాల్గొన్న మహేష్ స్వేరో బృందం





**జీడి నెల్లూరు, జూన్ 30 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండల కేంద్రంలో జీడీ నెల్లూరు జనసేన ఇన్చార్జి పొన్నం యుగంధర్, జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయోత్సవ సభలో పాల్గొన్న జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.మహేష్ స్వేరో మాట్లాడుతూ పొన్నం యుగంధర్ ఎన్నో సంవత్సరాలుగా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నిరంతరం ప్రజలకి అందుబాటులో ఉంటూ, అప్పటి వైసిపి నాయకులు అక్రమ కేసులు పెట్టినప్పటికీ బెదరకుండా తన పోరాటాన్ని కొనసాగించి అందరికీ ఆదర్శ నాయకుడిగా నిలిచారని, అలాంటి నాయకుడికి సముచిత స్థానం లభించాలని, ఆయన ఆధ్వర్యంలో జనసేన పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని, క్రింది స్థాయిలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు సమన్వయంతో పని చేసుకుని ముందుకు సాగాలని గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు మన ప్రభుత్వంలో పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ థామస్ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తవనంపల్లి మండలం అజిత్ శ్రీరాముల, ఐరాల మండల వైస్ ప్రెసిడెంట్ చైతన్య, చంద్ర, అనిల్ కుమార్, యువరాజ్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**శ్రీశైలం, పెన్ పవర్, జూన్ 30:** నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆదివారం ముక్కంటి మల్లన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. మొక్కులు తీర్చుకునేందుకు భారీగా క్షేత్రానికి తరలివచ్చారు. క్షేత్రం మొత్తం ఎటు చూసినా వాహనాలతో సందడి వాతావరణం నెలకొని భక్తులు రద్దీ భారీగా పెరిగింది. క్షేత్రమంత భక్తజనంతో సందడిగా మారింది. భక్తులు తెల్లవారుజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో, దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 3 గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. అయితే భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో పెద్దిరాజు, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనార్థమై క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, పాలు, బిస్కెట్స్ మంచినీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో పెద్దిరాజు తెలిపారు...